ప్రజాశక్తి

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 1

అనంతపురం

శ్రీ సత్యసాయి

హంద్రీనీవా ఎందుకు పూర్తవ్వలేదు..!

◆ టిడిపి, వైసిపి రెండూ బిజెపి అనుకూల పార్టీలే

◆ కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

◆ ప్రచారంలో ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలరెడ్డి

◆ హాజరైన ఇండియా వేదిక పార్టీల నాయకులు

మడకశిరలో బహిరంగ సభకు హాజరైన కాంగ్రెస్, వామపక్ష పార్టీల మద్దతుదారులు (ప్రసంగిస్తున్న వైఎస్.షర్మిల)

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి
మడకశిర, నార్పల,

వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే 90 శాతం హంద్రీనీవా పనులను పూర్తిచేస్తే, ఈ పదేళ్లలో ఆ పది శాతం పనులను కూడా టిడిపి, వైసిపిలు ఎందుకు పూర్తి చేయలేదని ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి విమర్శించారు. సత్యసాయి, అనంతపురం జిల్లాలో వైఎస్ షర్మిలారెడ్డి గురువారం పర్యటించారు. ఎపి న్యాయ యాత్ర పేరుతో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని మడకశిర పట్టణం, మధ్యాహ్నం అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రం రాత్రి ఉరవకొండ నియోజకవర్గం కేంద్రంలో జరిగిన సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో టిడిపి, వైసిపిలు విఫలమయ్యాయని విమర్శించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో చేసిన పనులను వివరించారు. అనంతపురం జిల్లాకు సాగు, తాగునీటిని అందించేందుకు హంద్రీనీవా పనులను వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయంలో 90 శాతం పూర్తి చేస్తే ఆ తరువాత వచ్చిన టిడిపిగానీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వైసిపిగాని ఈ పనులను ఎందుకు పూర్తి చేయలేకపోయిందని ప్రశ్నించారు. మడకశిర ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి వెయ్యి ఎకరాల భూమిని రాజశేఖర్‌రెడ్డి హయాంలో సేకరించారన్నారు. ఇప్పటికీ ఆ భూముల్లో పరిశ్రమల ఏర్పాటు జరగలేదని చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేసి ఉంటే ఉపాధి కోసం ఈ ప్రాంతం నుంచి యువత వలసలు వెళ్లే అవసరం ఉండేది కాదని తెలిపారు. లెదర్ పార్కు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. శింగనమలలో ఉద్యానవ పంటలకు కోల్డ్ స్టోరేజీల నిర్మాణం చేపడతామన్న హామీ ఏమైందని నిలదీశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తి చేయలేదని విమర్శించారు. ఉరవకొండలో సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేస్తానని జలదీక్ష కూడా చేపట్టారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి బిజెపి మోసం చేస్తే ఆ బిజెపితో టిడిపి పొత్తు పెట్టుకుంటుందన్నారు. ఇక వైసిపి మోదీకి తొత్తుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ పార్టీలు ప్రత్యేక హోదా, పోలవరం ఇవ్వకున్నా బిజెపికే మద్దతు పలుకుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఏ మాత్రం మేలు చేయని ఈ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా కావాలన్నా... రైతుకు రుణమాఫీ జరగాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్, అనంతపురం పార్లమెంటు అభ్యర్థి వి.మల్లికార్జున, మడకశిర, ఉరవకొండ అభ్యర్థులు సుధాకర్, వై.మధుసూదన్ రెడ్డి, సిపిఎం సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, అనంతపురం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఒ.నల్లప్ప, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ, డిసిసి అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు

నామమాత్రం

◆ మొదలైన నామినేషన్ల స్వీకరణ

◆ అనంతలో 9, శ్రీసత్యసాయిలో 5 దాఖలు

ప్రజాశక్తి-అనంతపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం మొదలైంది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి అన్ని నియోజకవర్గాల్లోని ఆర్‌ఒ కార్యాలయాల వద్ద నామినేషన్ల స్వీకరణను అధికారులు చేపట్టారు. గురువారం మొదటి రోజు నామమాత్రంగా నామినేషన్లు దాఖలయ్యాయి. అనంతపురం పార్లమెంటుకు రెండు నామినేషన్లు దాఖలవగా, హిందూపురం పార్లమెంటుకు ఒక నామినేషన్ దాఖలైంది. సత్యసాయి జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలకు కలిపి ఐదు

మిగతా 3లో

కళ్యాణదుర్గం నియోజకవర్గానికి సంబంధించి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న రంగరాజుల గోపీనాథ్

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు నమోదైన నామినేషన్ల వివరాలు

నియోజకవర్గం	నామినేషన్లు
అనంతపురం	03
గుంతకల్లు	00
కళ్యాణదుర్గం	01
రాయదుర్గం	01
తాడిపత్రి	01
రాప్తాడు	01
శింగనమల	01
ఉరవకొండ	01
మొత్తం	**09**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు నమోదైన నామినేషన్ల వివరాలు

నియోజకవర్గం	నామినేషన్లు
ధర్మవరం	01
హిందూపురం	01
కదిరి	00
మడకశిర	00
పుట్టపర్తి	03
పెనుకొండ	00
మొత్తం	**05**

పార్లమెంట్	నామినేషన్లు
అనంతపురం	02
హిందూపురం	01

లోపలి పేజీల్లో

విలక్షణం 4
గుంతకల్లు రాజకీయం

తాగునీటి కోసం 8
ఖాళీ బిందెలతో నిరసన

కళ్యాణదుర్గం.. ఉద్రిక్తం..!

◆ టిడిపి, వైసిపి నాయకుల పరస్పర దాడులు

◆ ఇరువర్గాలపై కేసులు నమోదు

కళ్యాణదుర్గంలో ఘర్షన పడుతున్న టిడిపి, వైసిపి మద్దతుదారులు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఉదయం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి వైసిపి నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ దాడులతో ఆ ప్రాంతంలో అలజడి రేగింది. పోలీసులు కలుగజేసుకుని ఇరవర్గాలను అక్కడి నుంచి పంపివేయడంతో సమస్య సర్దుమనిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గురువారం ఉదయం పట్టణంలోని 12వ వార్డులో టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారం జరుగుతుండగా వైసిపి నాయకులు టిడిపి ప్రచార రథానికి అడ్డంగా వైసిపి ప్రచార రథాన్ని ఉంచారు. ప్రచారానికి

మిగతా 3లో

25 మంది వాలంటీర్లు రాజీనామా

గుత్తి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వాలంటీర్లు గురువారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వన్నెదొడ్డి బాచుపల్లి, బసినేపల్లి గ్రామాలు చెందిన 25 మంది వాలంటీర్లు ముక్కుమడిగా తమ రాజీనామా లేఖలను స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసులుకు అందజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెద్దపప్పూరు : మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సెబ్ అదనపు ఎస్పీ రామకృష్ణ గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా ముచ్చుకోట, వరదాయపల్లి, దేవుని ఉప్పలపాడు, చిన్నయక్కలూరు, పెద్ద యక్కలూరు, తురకపల్లి, పెద్దపప్పూరు, జూటూరు, తిమ్మనచెరువు, చీమలవాగుపల్లి, నరసాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి స్థానిక సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శరత్‌చంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేషన్ హెల్త్ఆఫీసర్‌గా ఎస్‌బి విష్ణుమూర్తి

కమిషనర్‌కు బొకే అందజేస్తున్న విష్ణుమూర్తి

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌గా సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎస్.బి.విష్ణుమూర్తి గురువారం విధుల్లో చేరారు. ఇందులో భాగంగా కమిషనర్ మేఘ స్వరూప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జాయినింగ్ రిపోర్టు అందజేశారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

బెలుగుప్ప : ప్రజలకు అన్నివిధాలా మంచి చేసిన ప్రభుత్వానికి మరోసారి ఆశీర్వదించాలని ఎంపిపిల జిల్లా సంఘం అధ్యక్షులు పెద్దన్న, నాయకులు త్రిలోకనాథరెడ్డి, చిన్న మచ్చన్న విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిధిలోని ఇరుపాపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాధాకృష్ణారెడ్డి, సర్పంచి ఉమాపతి, సింగిల్‌విండో అధ్యక్షులు జి.శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

శింగనమల : మండలంలోని ఉల్లికల్లు గ్రామాలో గురువారం పలువురు టిడిపి నుంచి వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు పాలకుల జయరామ్ కుటుంబ సభ్యులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో వైసిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పరంధామరెడ్డి, వెంకటనారాయణ, చిక్కల బాలకృష్ణ, పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం

పామిడి : మండలంలోని రామగిరి ఎగువతండాలో ఆర్.లక్ష్మక్క, భర్త రాత్రే నాయక్‌కు చెందిన పూరి గుడిసె గురువారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైంది. ఇందులో ఉన్న ఎద్దుతో పాటు మూగజీవాలు, వ్యవసాయ పరికరాలు పూర్తిగా దగ్ధమైనట్లు బాధితుడు వాపోయాడు. ఫలితంగా దాదాపుగా రూ.3.30లక్షల వరకూ నష్టం జరిగినట్లు ఆందోళన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న రామగిరి దిగువతండాకు చెందిన డిప్యూటీ కలెక్టర్ ఆర్.కృష్ణానాయక్ తమ్ముడు ఆర్.రమేష్‌నాయక్ రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్‌బాబు, సుదర్శన్ బాబు, వై.వెంకటప్పనాయుడు, వడ్డే రంగన్న, మల్లికార్జున, రమేష్, దేవల నాయక్, రాజు నాయక్, గౌడ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి

పుట్లూరు : మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన రైతు ప్రకాష్ చెందిన మూడెకరాల మొక్కజొన్న పంట గురువారం అగ్నికి ఆహుతైంది. పంటతోపాటు డ్రిప్పు, పైపులు, డ్రిప్పు ల్యాటర్ కాలిపోయినట్లు బాధిత రైతు వాపోయాడు. దీంతో సుమారు రూ.3 లక్షల వరకూ నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి ఆర్థికసాయం అందించాలని రైతు కోరాడు.

మిడ్‌పెన్నార్ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం : వైవిఆర్

ప్రజాశక్తి-గుత్తి

వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే రూ.173 కోట్లతో చేపట్టిన మిడ్ పెన్నార్ ప్రాజెక్టు పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి గుత్తి మున్సిపాలిటీకి సమృద్ధిగా తాగునీటిని సరఫరా చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం గుత్తి ఆర్ఎస్‌లో వైసిపి జిల్లా నాయకులు బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గద్దల మస్తాన్ (జెసిబి), షాకీర్‌తోపాటు టిడిపి, జనసేన చెందిన పలు కుటుంబాలు గురువారం వైసిపిలో చేరాయి. అలాగే పట్టణంలోని 11వ వార్డులో డోన్ వైసిపి ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నదీముల్లా అన్వర్, వరిగడ్డి షేక్షావలితోపాటు పలు టిడిపికి చెందిన కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. 18వ వార్డులో బలిజ సంఘం మహిళా అధ్యక్షురాలు కందుల హేమలత వైసిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిడ్ పెన్నార్ ప్రాజెక్టు పనులు 70 శాతం పనులు జరిగాయన్నారు. ఇంకా 30 శాతం పనులు జరగాల్సి ఉండగా కాంట్రాక్టర్ వ్యాపారాల నిమిత్తం విదేశాలకు వెళ్లడంతో పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో పాటు ఈ ఏడాది వర్షాభావం వల్ల పామిడి, గుత్తి మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రమైందన్నారు. ఆ ప్రాజెక్టు తో పాటు ప్రత్యామ్నాయంగా గుత్తి చెరువును హంద్రీనీవా పథకం ద్వారా కృష్ణా జలాలతో నింపి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి సక్రమంగా తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ బి.వరలక్ష్మి, కౌన్సిలర్లు వి.వరదరాజులు, ఎన్.ఫారూఖ్, వాల్మీకి శివ, రాజేశ్వరి, నరేష్, ఖాజా ఖాన్, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు డి.హుస్సేన్ పీరా, పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వై.వెంకటరామిరెడ్డి

పామిడి : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డికి మద్దతుగా నియోజకవర్గ యువ నాయకులు మంజునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు పట్టణ పరిధిలో 3వ, 4వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెమ్మక చెన్నకేశవరెడ్డి, బోగాతి మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాల్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, మిడుతూరు రామచంద్ర, రజాక్, సుధాకర్, అనుంపల్లి సూరి, బట్టి సూరి, మహేష్‌రెడ్డి, చినరాయుడు, బండి శివ, బోరు పుల్లయ్య, పాల్గొన్నారు.

వైసిపి యువజన విభాగం అధ్యక్షులుగా టిప్పు సల్మాన్

హిందూపురం : హిందూపురం అసెంబ్లీ వైసిపి యువజన విభాగం అధ్యక్షుడుగా సల్మాన్ ఖాన్ ను ఎంపిక చేసినట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడుతు పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానన్నారు. పార్టీ కోసం తాను చేసిన సేవలను గుర్తించి అసెంబ్లీ యువజన విభాగం అధ్యక్షుడు గా నియామించడానికి సహాయ సహకారాలు అందించిన నవీన్ నిశ్చల్‌కు సల్మాన్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆహార అలవాట్లు మార్చుకోవాలి

హిందూపురం : ప్రజల జీవనశైలితో పాటు ఆహారపు అలవాట్లలో మార్పు రావాలని స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింగన్న అన్నారు. ప్రపంచ నోటి ఆరోగ్య మాసోత్సవంలో భాగంగా గురువారం ఆస్పత్రిలోని దంత విభాగంలో ఉచితంగా నోటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. దంతవైద్య నిపుణులు డాక్టర్ విజయ్ బాబు, డాక్టర్ ఆయిషాల ఆధ్వర్యంలో కొత్త పరికరం వీఈఎస్ స్కోప్ ద్వారా 31 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ రుక్మిణమ్మ, వైద్యులు అఫ్తాబ్, శివకుమార్, మంజునాథ్, హెడ్ నర్స్ ఓబుళమ్మ, డెంటల్ టెక్నీషియన్ లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కాపాడుకుందాం : కేశవ్

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రచారంలో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

ప్రజా వ్యతిరేక విధానాలతో నాశనం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపి రాష్ట్రాన్ని కాపాడుకుందామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. గురువారం విడపనకల్ మండల పరిధిలోని చీకలగురికి, ఉండబండ, పాల్తూర్, కరకముక్కల, హవలిగి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారుల నుంచి రైతులను కాపాడాలి

వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ

ప్రజాశక్తి-శింగనమల

మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు వద్ద కొందరు బ్రోకర్లు, వడ్డీ వ్యాపారుల నుంచి రైతులను కాపాడాలని వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్‌వి.నారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కెనరాబ్యాంకు మేనేజర్‌కు వివిధ గ్రామాల రైతులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న పంట రుణాలను అసలు, వడ్డీ కట్టమని ఒత్తిడి చేస్తుంటే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్యాంకర్లు రైతులను ఒత్తిడి చేయడం ద్వారా చేసేది లేక బ్యాంకు దగ్గర ఉన్న వడ్డీ వ్యాపారుల వద్ద రూ.లక్షకు రెండు, మూడు రోజులకు కమిషన్ రూ.4, రూ.5వేల ప్రకారం వడ్డీకి తీసుకుని రుణాలను రెన్యూవల్ చేస్తున్నారన్నారు. కొంతమంది బ్యాంకు సిబ్బంది సైతం వడ్డీ వ్యాపారులను ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు దగ్గర దళారీ వ్యవస్థను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో ప్రభుత్వమే కరువు మండలాలను ప్రకటించిందని, ఇలాంటి సమయంలో వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యూవల్ చేయాలని కోరారు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ స్పందిస్తూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.శివశంకర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, గోపాల్, వి.నారాయణస్వామి, సూర్యనారాయణ, రాము, చిన్న కమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

బెలుగుప్ప : మండల కేంద్రంలోని శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో ప్రీప్రైమరీ విద్యార్థులకు గురువారం గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మెమెంటో అందజేసి సర్టిఫికెట్‌తోపాటు సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉత్సాహం, ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. మున్ముందు రాబోయే సంవత్సరాల్లో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్‌డిటి సంస్థ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో ఒకటైన 'స్పందించు సహాయం అందించు' కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం తరపున రూ.26వేల చెక్కును ఆర్‌డిటి సంస్థ ఛైర్మన్ తిప్పేస్వామికి అందజేశారు.

స్థానికుడిని..ఆశీర్వదిస్తే అండగా ఉంటా..

ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

ప్రజాశక్తి-నార్పల

మహిళలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

'స్థానికుడిని.. పేద వాన్ని.. సిఎం జగన్ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించారు... ఒక్కసారి అవకాశమిస్తే అందరికీ అండగా ఉంటూ సేవ చేస్తా' అంటూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిధిలోని గడ్డం నాగేపల్లి, వెంకటాంపల్లి, మద్దల పల్లి, నాయనపల్లి, నడిమిదొడ్డి గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గల శ్రీనివాసులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సైపుల్లా బేగ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఓట్ల కోసం చెప్పే అబద్ధపు హామీలను ప్రజలు నమ్మొద్దన్నారు. 2014లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే టిడిపి హయాంలో ప్రజలు కార్యాలయం చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాసేవారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక పాదయాత్రలో ఇచ్చిన ప్రతిహామీని జగనన్న నెరవేర్చారన్నారు. ఇంటింటికీ సంక్షేమాన్ని అందించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న జగనన్న మరోసారి ముఖ్యమంత్రిగా కావాలని గ్రామాల్లో ప్రజలు కోరుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో టిడిపి వాళ్లు చేస్తున్న ప్రచారంలో ప్రజలు కరువయ్యారన్నారు. జగనన్నపై విమర్శలు తప్ప ప్రజలకు ఏం చేస్తామో టీడీపీ గట్టిగా చెప్పలేకపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ఓడించి ఇంటికి పరిమితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వారసత్వ దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం

మాట్లాడుతున్న ఇంటక్ సభ్యులు

ఇంటక్ జిల్లా చాప్టర్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హెరిటేజ్ క్లబ్ సహకారంతో ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నాణెముల సేకరణపై ఇంటక్ జిల్లా కన్వీనర్ రామకుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు నాణేల సేకరణ పోటీని కూడా ప్రకటించారు. జూలైలో పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ఇస్తామని ప్రకటించారు. అనంతరం ఇంటక్ జిల్లా అడిషనల్ కో-కన్వీనర్ కృష్ణమూర్తి విత్తన బంతులు తయారు చేయడంపై అవగాహన కల్పించారు. తర్వాత విద్యార్థులు ఓరియంటల్ హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రియాజుద్దీన్ తెలుగు పద్యాలు ఏ విధంగా పాడాలనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటక్ సభ్యులు ఎజి వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనిధి రఘు, మధురశ్రీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge:Ananthapuramu

O.S. No:892/2023

Between:
Dudekula Babaiah ...**Plaintiff**
And
Shaik Masthan vali ...**Defendent**

Notice To Defendent

To,
Shaik Masthan vali S/o Nabi Rasool, R/at D.No:18-296-E18, Venugopal Nagar Ananthapuramu.

పై వాది తన నుండి డబ్బులు రూ.10,66,000/- లు రాబట్టుకొనుటకు పై కేసు పై కోర్టులో నీపై దావా వేసియున్నారు. ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం కేసు వాయిదా 01/05/2024 వ తేదిన ఉన్నది. ఆ రోజు ఉదయం 10:30 గం॥లకు హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.అట్లు హాజరు కానిచో కేసును మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎన్.పి.శ్రీనివాసులు, అడ్వకేట్,
అనంతపురం, సెల్:9440753607

In The Court of The IIIrd Addl. Junior Civil Judge (Excise Court):Ananthapuramu

O.S. No:1250/2023

Between:
Kambham Mallikarjuna Reddy ...**Plaintiff**
And
G.Jagadeeswara Reddy ...**Defendent**

Notice To Defendent

To,
G.Jagadeeswara Reddy S/o Late G.Narayana Reddy, R/of Kandlapalli Village, Pamidi Mandal, Prop:Nandeeswara Milk Agency, Brindavanam Apartment, Ist Road, Beside Srinivasa Childrens Hospital, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 17/05/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

KHEDRI VENKATARAMANA,
Advocate, Anantapuramu.
Cell:9959563806

In the Court of The Ist Addl. Junior Civil Judge:Ananthapuramu

O.S. No:1740/2022

Between:
Andhra Pragathi Grameena Bank Rep by its Senior Manager Main Branch , Ananthapuramu ...**Plaintiff**
And
Matta Sarojamma and another ...**Defendent**

Notice To Defendent No:2

D2: Mandala Subramanyam S/o M.Narasimhulu, D.No:22/3-1, Munna Nagar Old Town, Ananthapuramu.

పై నెంబరు దావాలో వాదికి తనకు రావలసిన బ్యాంకు ఋణము రాబట్టుటకు ప్రతివాది పైన దావా దాఖలు చేసియున్నారు. కావున 2వ ప్రతివాది అయిన నీవు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు యందు అనగా 01/05/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు హాజరు కావలెను. అట్లు కాని యెడల నీ పరోక్షమున తీర్మానించెదరు అని తెలపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

జి.నరసింహులు,
వాదిపరం వకీలు, అనంతపురం,

In The Court of The VII th Addl. District Judge Family Court, Ananthapuramu

E.P. No:01/2024 in O.S. No:39/2023

Between:
J.Vijaya Kumar Naik ...**Petitioner/D.Hr.**
And
D.Dada Khalander ...**Respondent/J.Dr.**

Notice To J.Dr

To,
Dudekula Dada Khalander S/o Late D.Buden Sab, R/of Flat No:002, D.No:6-2-695, 4th Cross, Bhagyalakshmi Apartments, Ram Nagar, Ananthapuramu.

పై నెంబరు ఇ.పి.లో J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 08/05/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

A.SURESH KUMAR, Advocate,
Anantapuramu. Cell:9440204098

In the Court of The Senior Civil Judge:Gooty

S.O.P. No:9/2024

Between:
1.B.Pullamma
2.B.Chandrasekhar Reddy ...**Petitioners**
V/S
Nil ...**Respondent**

ప్రకటన

అర్జీదారులు అనువారు 1వ వాదికి భర్త, 2 వాదికి తండ్రి అయిన బి.వాసుదేవరెడ్డి, మరణించినందున, అతని జీవిత కాలములో అతను D.Yerry Swami అను అతని మీద జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, తాడిపత్రి నందు O.S. 285/2016 అను దావా దాఖలు చేసి, తదనంతరం డిక్రి పొందిన తరువాత అతను మరణించినాడు. ఆ డిక్రి వసూలు చేయుటకు గాను వాదులు తమను బి.వాసుదేవరెడ్డి యొక్క వారసులుగా Declare చేస్తూ వారికి Succession Certificate ఇవ్వవలసినదిగా కోర్టులో అర్జీ దాఖలు చేసియున్నారు.అందుకు గాను ఎవరికైన, ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేది:22-4-2024 నాడు ఉ॥10:30 గం॥లకు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేని యెడల సదరు కోర్టు వారు విచారించి తీర్మానించెదరు.

జి.వెంకటరెడ్డి,
వకీలు, గుత్తి

In the Court of The Addl. Senior Civil Judge:Ananthapuramu

I.P. No:50/2022

Between:
Pagidakula Praveen ...**Petitioner/Debtor**
And
J.L.Sudhakar and others ...**Respondents/Creditors**

Notice To Respondent No:1,2,3,4,6,7 and 12

R1:J.L.Sudhakar S/o Lakshmi Narayana, R/of H.No:32-12/b, Maha Medicales opposite, Narpala,
R2:Peravalli Anil Kumar S/o P.Adenna , R/of H.No:13-22, Masidukatta, Near New Police Station, Narpala,
R3:Pendumarri Manohar S/o P.Nagabhushanam, R/of H.No:11/6, Narpala,
R4:Meda Ramesh Guptha S/o Late Meda Narayana Setty, R/of H.No:14-12, Near New Busstand, Narpala,
R6:Talari Manohar S/o T.Ganganna, R/of H.No:44/1, Kotaveedhi, Narpala,
R7:Y.Ashok Reddy S/o Y.Narapa Reddy, R/of H.No:111-2A, Kuraganipalli (Vi), Narpala (M)
R12:Chinna Naidu S/o Paccha Ramudu, R/of H.No:123-21, Dugumarri Road, Narpala,

పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 30/04/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

G.NAGA SHAYAM KIRAN,
Y.RANDEEP KUMAR REDDY,
GAIKWADA BHARATH KUMAR,
Advocates, Anantapuramu.

In the Court of The Senior Civil Judge:Gooty

S.O.P. No:10/2024

Between:
Gunda Maruthi Naga Sekhar ...**Claimant-Petitioner**
V/S
Nil ...**Respondents**

Notice

అర్జీదారుడు దాఖలు చేసుకున్న అర్జీ ఏమనగా తన ఆప్త మిత్రుడు దగ్గర బంధువు అయిన పడుచూరు సుబ్రమణ్యము గారు గుండెపోటు వలన అతని భార్య కూడ కోవిడ్ వలన మరణించారు. సుబ్రమణ్యం బ్రతికుండగా ఒక వీలునామాను అర్జీదారునికి తన తదనంతరము, తనకు చెందిన డబ్బు రూ.6,00,000/- అర్జీదారునికి చెందేలాగా వీలునామా వ్రాసి గతించడము జరిగింది. ప్రస్తుతము అర్జీదారుడు తనకు వీలునామా ప్రకారము డబ్బులు ఇవ్వవలసినదని అర్జీ దాఖలు వేసినాడు. ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమం ఏమనగా ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 01/05/2024 వ తేదిన పై కోర్టు ఎదుట హాజరు కావలెను. లేని యెడల పై తెలిపిన అర్జీదారుని పరముగా నిర్ణయించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఆర్.రామగోపాల్
ఆర్.శివరామకృష్ణ
అడ్వకేట్స్, గుత్తి

మహారాజశ్రీ ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, కదిరి

I.A 383/2022 in O.S 293/2022

Between:
సరితాల వన్నూరువలి S/o వెంగముని D.No1-127, సానేవారిపల్లి,యనుములవారిపల్లి (Po) ముదిగుబ్బ మండలం ...**పిటీషనర్-వాది**

మరియు

సరితాల సిద్దమ్మ మరియు ఇతరులు ...**రెస్పాండెంట్స్-ప్రతివాదులు**

To,
R3 - సరితాల హైదర్ బీ D/o హైదర్ వలి
R4 - సరితాల ఖాదర్ S/o హైదర్ వలి
R6 - సరితాల నూర్జహాన్ D/o హైదర్ వలి అందరు D.No2-06, సానేవారిపల్లి, యనుములవారిపల్లి (Po) ముదిగుబ్బ మండలం.

రెస్పాండెంట్స్ 3,4 మరియు 6 లకు నోటీసులు

పై అర్జీలో పై కోర్టు వారు హాజరు నిమిత్తం 14/05/2024వ తేదికి వాయిదా వేసినారు.కావున మీరు 14/05/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై దావాను మీ పరోక్షమున తీర్మానించెదరు అని ఇందుములంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:14/05/2024
స్థలం:కదిరి

K.నరేంద్ర,B.B.A., L.L.B,
A.P.సిద్దార్థ సాయి కుమర్ రెడ్డి,B.A., L.L.B,
పిటీషనర్ తరుపు వకీళ్ళు, కదిరి.

మహారాజశ్రీ ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, కదిరి

O.S.No.293/2022

Between:
సరితాల వన్నూరువలి S/o వెంగముని D.No1-127, సానేవారిపల్లి, యనుములవారిపల్లి (Po) ముదిగుబ్బ మండలం ...**వాది**

మరియు

సరితాల సిద్దమ్మ మరియు ఇతరులు ...**ప్రతివాదులు**

To
D3 - సరితాల హైదర్ బీ D/o హైదర్ వలి
D4 - సరితాల ఖాదర్ S/o హైదర్ వలి
D6 - సరితాల నూర్‌జహాన్ D/o హైదర్ వలి అందరు D.No2-06, సానేవారిపల్లి, యనుములవారిపల్లి (Po) ముదిగుబ్బ మండలం.

3, 4 మరియు 6వ ప్రతివాదులకు సమన్లు

పై దావాలో పై కోర్టు వారు హాజరు నిమిత్తం 14/05/2024వ తేదికి వాయిదా వేసినారు.కావున మీరు 14/05/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై దావాను మీ పరోక్షమున తీర్మానము చేయుదరని ఇందుములంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:14/05/2024
స్థలం:కదిరి

K.నరేంద్ర, B.B.A., L.L.B,
A.P.సిద్దార్థ సాయి కుమర్ రెడ్డి,B.A., L.L.B,
పిటీషనర్ తరుపు వకీళ్ళు, కదిరి.

మహారాజశ్రీ కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO:147/2023 in O.S.NO:171/2018

Between:
కుంచపు సాయమ్మ W/o కె.శ్రీనివాసులు, డోర్ నెం:4-19, కర్నాటక నాగేపల్లి, పుట్టపర్తి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...**పిటీషనర్**

ఎదిరి

కుంచపు నాగరాజు ...**రెస్పాండెంటు**

రెస్పాండెంటుకు నోటీసు

పై అర్జీలోని పిటీషరు, తరుపున రెస్పాండెంటు వ్రాసి ఇచ్చిన ఆయక పత్రం డిక్రీ మేరకు, ఫైనల్ డిక్రీ కొరకు రెస్పాండెంటు అయిన కుంచపు నాగరాజు S/o కె.వీరప్ప, డోర్ నెం:8-224, ఎద్దులవారిపల్లి, H/o కొండకమర్ల, ఓబులదేవర చెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా అయిన నీ మీద పై అర్జీ దాఖలు చేసివున్నాడు. నీ హాజరు నిమిత్తం పై కోర్టులో 10/05/2024 వ తేదికి వాయిదా వేయబడి ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని హాజరై ఏవైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొవలయునని యిందు మూలముగా తెలపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:10/05/2024
స్థలం:కదిరి

తోపుల భాస్కర్, B.A., L.L.B,
పిటీషనరు తరుపు వకీలు, కదిరి.

మొదటి పేజి తరువాయి

మొదటి రోజు నామమాత్రం

నామినేషన్లు దాఖలయ్యాయి. అనంతపురం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో తొమ్మిది నామినేషన్లు దాఖలయ్యాయి. అనంతపురం అసెంబ్లీకి మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. శింగనమలకు ఒకటి, కళ్యాణదుర్గంలో ఒకటి, రాప్తాడుకు ఒకటి, రాయదుర్గం ఒకటి, ఉరవకొండకు ఒకటి, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటీ నమోదవలేదు. ఇక శ్రీ సత్యసాయి జిల్లాలో ధర్మవరంలో ఒకటి, హిందూపురం అసెంబ్లీకి ఒకటి, పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. పెనుకొండ, కదిరి నియోజకవర్గాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలవలేదు.

కళ్యాణదుర్గం.. ఉద్రిక్తం..!

అడ్డంగా ఉన్న వాహనాన్ని తీయాలని ప్రచారంలో ఉన్న టిడిపి నాయకుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వైపి.రమేష్ ఇతర నాయకులు వైసిపి నేతలకు తెలియజేశారు. వాహనాన్ని తీసే విషయంలో టిడిపి వైసిపి నాయకుల మధ్య మాటామాటా పెరిగింది. తమ ప్రచార రథాన్ని తీసేది లేదంటూ వైసిపి నాయకులు తెలియజేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు వర్గాలూ పరస్పర దాడులకు దిగారు. టిడిపి నాయకుడు వైపి.రమేష్‌పై కొందరు వైసీపీ నాయకులు దాడికి పాల్పడంతో ఆయన అస్వస్థత గురయ్యారు. టిడిపి నాయకులు స్పందించి రమేష్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. ప్రమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఇక టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వైసిపి నాయకులు బిక్కిరి మంజునాథ్, అనిల్‌లు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేరారు. ఎన్నికల ప్రచారంలో ఘర్షణ జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాల వారిని చెదరగొట్టి అక్కడి నుంచి పంపివేశారు. ఈ ఘటనపై టిడిపి, వైసిపి మద్దతుదారులు వేర్వేరుగా ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు.

పుట్టపర్తిలో పోలింగ్ ఆంక్షలు

పుట్టపర్తి అర్బన్ : ఎన్నికల నామినేషన్లు ప్రారంభం కావడంతో పట్టణంలో పోలీసులు ఆంక్షలు విధించారు. గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం అయిన నేపథ్యంలో హనుమాన్ సర్కిల్ నుంచి విద్యాగిరి ఆర్టీసీ డిపో వరకు 144 సెక్షన్‌ను విధించారు. పట్టణంలో ఎలాంటి ర్యాలీలు ఎన్నికల వాహనాలు తిరగకుండా ఆంక్షలు విధించారు. విద్యాగిరి వద్ద ఆర్టీసీ డిపో రహదారిలో పోలీసులు గట్టి బందోబస్తు భద్రతా చేపట్టారు. ఆర్టీసీ బస్సులు పట్టణంలో బైపాస్ రోడ్డు నుంచి గంగమ్మ గుడి వరకు దారి మళ్లించారు. టిడిపి తరఫున పల్లె సింధూర నామినేషన్ వేనున్న సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారందరినీ పట్టణంలోనికి రాకుండా బైపాస్ రహదారిలో వెళ్లేందుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ డిపో దగ్గర నుంచి పట్టణంలోకి వెళ్లే ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి పంపారు. సిఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు చేపట్టారు.

నామినేషన్ కేంద్రాల పటిష్ట బందోబస్తు : ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ యంత్రాంగం విధులు నిర్వర్తించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. గురువారం నాడు జిల్లా వ్యాప్తంగా, పుట్టపర్తి, హిందూపురం పెనుగొండ, ధర్మవరం, కదిరి, నామినేషన్ కేంద్రాల పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇదే రీతిలో నామినేషన్ ప్రక్రియ ముగిసేంతవరకు ఏర్పాట్లు నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు. పుట్టపర్తిలో అదనపు ఎస్పీ ఎన్.విష్ణు, నామినేషన్ కేంద్రం వద్ద నిర్వహిస్తున్న బందోబస్తును సమీక్షించారు. ఎఆర్‌డి ఎస్పి విజయ్‌కుమార్, డీఎస్పీలు వాసుదేవన్, కన్జాక్షన్, బాబ్జీ జాన్ సైదు, శ్రీలత, ఎస్‌బిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిఐలు కొండారెడ్డి, రాగిరి రామయ్య, రాజా రమేష్, తదితరులు భద్రతా సిబ్బందిలో పాల్గొన్నారు.

In the Court of The 1st Addl. Junior Civil Judge:Ananthapuramu

O.S. No:1039/2022

Between:
Duddakunta Venkateswara Reddy ...**Plaintiff**
And
T.Venugopal Naidu ...**Defendent**

Notice To Defendent

To,
T.Venugopal Naidu S/o T.Ramaiah, Resident of D.No:4/1006-A, Papampeta area, Kalyanadurgam Road, Ananthapuramu City.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 08/07/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఆలూరు రాఘవేంద్ర, వాదిపరం వకీలు,
అనంతపురం, సెల్:9440181500

In the Court of The Prl. Junior Civil Judge:Penukonda

O.S. No:127/2020

Between:
Smt.J.Narasamma @ B.Narasamma and others ...**Plaintiffs**
And
Smt.Ediga Sujatha and others ...**Defendents**

Notice To Defendent No:8

D8:Ediga Gayathri D/o Late Ediga Venkatesulu, R/of Singanamala Village & Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 8వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 08/05/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

B.NALLA REDDY, Advocate,
Anantapuramu. Cell:7702983833

CHANGE OF NAME

I, SIDDOTAM KOWSER PARVEEN (Old Name) W/o MULLA IMTIYAZ AHMAD residing at # 25-99-C, Janachaitanya Nagar, Bukkarayasamudram (V,P&M) Anantapur (Dist.) Changing my name from SIDDOTAM KOWSER PARVEEN to **SHAIK KOWSER PARVEEN** (New Name). Hence for I am being called as **SHAIK KOWSER PARVEEN** for all purposes.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: LAKKIREDDYPALLI

O.S.No. 24/2020

Sidda Venkateswara Naidu@Venkateswarlu, S/o Venkataramana, aged about 42 years, Hindu, Cultivation, residing at SiddavandlaPalli, H/o. Kalluru Palli Village, Chakrayapeta Mandal, Kadapa District. ...**Plaintiff**

Vs

6. Sidda Manohar Naidu, S/o Sidda Uthama Naidu, aged about 32 years, Hindu, Cultivation, Siddavandlapalli, H/o Yadurudona, N.P.Kunta Mandal, Ananthapur District. Now Sri Satya Sai District. ...**Defendant No.6**

SUMMONS TO DEFENDANT NO.6

Please take notice that the above suit filed against the defendants for specific performance of agreement of sale regarding the suit Property. The said suit is posted for your appearance on 10-05-2024 at 10-30 AM. On that day you should appear before the Hon'ble court and file your objections if any, if you did not appear on that day, the above suit will decide in your absence as set exparte.

V.BALAJI REDDY, B.A., B.L.
Advocate for the Plaintiff,
LAKKIREDDYPALLI.

ఎంపిడిఒకి రాజీనామా లేఖలు అందజేస్తున్న వాలంటీర్లు

వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

తలుపుల : తలుపుల మేజర్ పంచాయతీలోని తలుపుల-1, 2, 3 సచివాలయల పరిధిలో పనిచేస్తున్న 35 మంది వాలంటీర్లు గురువారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు ఉప సర్పంచి డికె. బాబు ఆధ్వర్యంలో వైసిపి మండల కన్వీనర్ డిపి.ఫయాజ్ సారధ్యంలో వాలంటీర్లు రాజీనామా లేఖలను ఎంపిడిఒకి అందజేశారు. వాలంటీర్లు మాట్లాడుతూ వైసిపి గెలుపే లక్ష్యంగా పని చేసేందుకే రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు. జగన్ మరోమారు సిఎం అయితేనే తమకు మంచి భవిష్యత్తు ఉంటుందని తాము నమ్ముతామని వాలంటీర్లు తెలిపారు.

రథోత్సవంలో కాపు దంపతులు

రాయదుర్గం : బ్రహ్మసముద్రం మండలంలోని గుండిగానిపల్లి, వేపులపర్తి గ్రామాల్లో గురువారం నిర్వహించిన రథోత్సవాల్లో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి దంపతులు పాల్గొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా గుండిగానిపల్లిలో నిర్వహించిన రథోత్సవంలో కాపు దంపతులు రథం లాగారు. అంతకుముందు వారిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. రథోత్సవంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. వేపులపర్తి గ్రామంలో సుప్రసిద్ధ శ్రీలక్ష్మీదేవి సమేత రంగనాథస్వామి జాతర సందర్భంగా జరిగిన పూల తేరు కార్యక్రమంలో కాపు రామచంద్రారెడ్డి, భారతి దంపతులు పాల్గొన్నారు. అంతకుముందు పూజ, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

రథం లాగుతున్న కాపు దంపతులు

సోషల్ మీడియాలో రాజకీయ పోస్ట్‌లు పెట్టొద్దు : ఎస్ఐ

లేపాక్షి : మండల పరిధిలో ఎవరూ సోషల్ మీడియాలో రాజకీయ పోస్ట్‌లు పెట్టకూడదని ఎస్ఐ గోపి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఫేస్ బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఇబ్బందికర పోస్ట్‌లు పెట్టకూడ దన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ గ్రూప్ అడ్మిన్, పెట్టిన వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ హెచ్చరించారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

ధర్మవరం టౌన్ : అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 14వ తేదీ నిర్వహించిన బాస్కెట్‌బాల్ పోటీల్లో ధర్మవరం క్రీడాకారులు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ధర్మవరం క్రీడాకారులు నీఖ్య, సల్మా, కిరణ్మయి, తరుణ్ ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరపున కృష్ణా జిల్లా నూజివీడులో ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకూ జరిగే 9వ జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని శెట్టిపి జయచంద్రారెడ్డితో పాటు అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా, కోచ్ సంజయ్ అభినందించారు

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కరాటేతో మానసికోల్లాసం, ఆత్మరక్షణ

ప్రజాశక్తి-కదిరి టౌన్

కరాటేతో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని హరీష్ స్కూల్ ప్రిన్సిపల్ కిరణ్ పేర్కొన్నారు. కదిరి రూరల్ పరిధిలోని యర్రదొడ్డి వద్ద ఉన్న హరీష్ స్కూల్‌లో గురువారం కియో జపాన్ షాటోకాన్ కరాటే డు అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ఎగ్జామినేషన్‌కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోటీల్లో ప్రతిభ చూపిన 12 మంది విద్యార్థులకు ఎల్లో బెల్టులు, ఏడుగురికి ఆరెంజ్ బెల్ట్, ధృవీకరణ పత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు కరాటే లాంటి ఆత్మరక్షణ విద్య చాలా అవసరమన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండలో తిరగకుండా ఇంటి వద్దే ఉండి తల్లిదండ్రుల మాట వింటూ బాగా చదువుకోవాలని సూచించారు. మాస్టర్ అక్బర్‌అలీ క్రమశిక్షణ, ఉన్నత విలువలు అలవాటు పరిచేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. మాస్టర్ అక్బర్‌అలీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ శిక్షణ పొంది ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. టోర్నమెంట్లలో పాల్గొని జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకూ విజయాలు సాధించి సొంతూరు, దేశానికి గర్వకారణంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో కరాటే కోచ్ వసుంధర, రియాజ్, పవన్, హారిక, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపల్ కిరణ్

నీలకంఠాపురంలో సామూహిక వివాహాలు

హాజరైన రఘువీరా , షర్మిల

ప్రజాశక్తి-మడకశిర

మండలంలోని నీలకంఠాపురంలో గురువారం నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాల్లో సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల హాజరయ్యారు. ఏటా రఘువీరారెడ్డి స్వగ్రామంలో ఉచిత సామూహిక వివాహాలు చేయడం ఆనవాయితీ. అందులో భాగంగానే ఈసారి కూడా నీలకంఠాపురంలో ఆలయం ప్రాంగణంలో ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించారు. ఇందులో 11 జంటలు ఒక్కటయ్యారు. ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల ముందుండి ఉచిత సామూహిక వివాహ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి షబానా, కన్వీనర్లు మంజునాథ్, బాబు, నాగరాజు, లోకేష్, గౌడప్ప, గురుమూర్తి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు భయపరెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ మల్లికార్జున, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సామూహిక వివాహాలకు హాజరైన షర్మిల, రఘువీరా

సిఐతో మాట్లాడుతున్న న్యాయవాదులు ప్రతాపరెడ్డి, రాజేష్

షాపు స్వాధీనానికి అధికారులయత్నం

రాయదుర్గం : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన వాణిజ్య గదుల సముదాయంలో ఓ గదిని స్వాధీనం చేసుకునేందుకు గురువారం అధికారులు ప్రయత్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపిడిఒ అల్లా బకాష్, సిఐ శ్రీనివాసులు సహకారంతో మండల పరిషత్ అధికారులు న్యాయవాదులు రాజేష్, శేషాద్రి, గౌని ప్రతాపరెడ్డి ఉంటున్న గదిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయ త్నించారు. అయితే తమకు అధికారులు 72 గంటల గడువు(3 రోజులు) ఇచ్చారని, అంతవరకూ గదిని స్వాధీనం చేసుకోవద్దని న్యాయవాదులు అధికారులను కోరారు. ఈ విషయమై వారు కళ్యాణ దుర్గం డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. శుక్రవారం లోపు గదిని ఖాళీ చేయాలని లేని పక్షంలో సీజ్ చేస్తామని ఎంపిడిఒ, సిఐ స్పష్టం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

108 వాహనంలోనే ప్రసవం

పెద్దవడుగూరు : మండలంలోని మొలకతాళ్ల గ్రామానికి చెందిన సురేష్ భార్య దివ్యకు బుధవారం అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. దీంతో 108 సిబ్బంది హుటాహుటిన ఆ గ్రామం వెళ్లి గర్భిణి దివ్యను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మగశిశువును ప్రసవించినట్లు సిబ్బంది తెలిపారు. అనంతరం జిల్లా ఆసుపత్రికి తల్లీబిడ్డను తరలించగా ప్రస్తుతం ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు ఆసుపత్రి వైద్యుడు శ్రీనివాసబాబు తెలిపారు.

టిడిపి నాయకుల విస్తృత ప్రచారం

కదిరి టౌన్ : కదిరి పట్టణం 19 వ వార్డులో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు మద్దతుగా కందికుంట యశోదాదేవి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె సమక్షంలో టిడిపిలో చేరిక

పుట్టపర్తి రూరల్ : నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు వైసీపీ వీడి టిడిపిలోకి చేరారు. పల్లె రఘునాథ్ రెడ్డి కార్యాలయంలో వైసిపికి చెందిన కొత్తచెరువు మండటానికి చెందిన వేంకటేష్, కేశాపురం హరినాథ్ రెడ్డి లు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అదేవిధంగా ఒడిసి మండలానికి చెందిన ఎద్దుల ప్రమోద్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి, పుట్టపర్తి లోని టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో సాలక్క గారి శ్రీనివాసులు మండల కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో బిజెపి మండల అధ్యక్షుడి చేరిక

పరిగి : బిజెపి మండల అధ్యక్షులు బద్రీనాథ్ గురువారం వైసిపిలో చేరారు. మండలంలోని శ్రీరంగరాజపల్లి, మోద, ముళ్ళమూతుకుపల్లి గ్రామాల్లో గురువారం పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి పర్యటించారు. 8 ఏళ్లుగా బిజెపి మండల అధ్యక్షుడిగా ఉన్న బద్రీనాథ్ వైసిపిలో చేరగా చరణ్ రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు.

వైసిపి నేతల విస్తృత ప్రచారం

సోమందేపల్లి : సోమందేపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని ఇందిరా నగర్‌లో గురువారం పెనుకొండ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు రమాకాంత్‌రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేసి అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి వద్దకే అందాలంటే జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండ ఎమ్మెల్యేగా ఉషశ్రీచరణ్‌ని, హిందూపురం ఎంపిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటనారాయణ రెడ్డి, జిపి.నరసింహమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు రమాకాంత్‌రెడ్డి

'అధికారపార్టీ ఒత్తిళ్లతోనే మెట్లు తొలగింపు'

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఎన్నికలకోడ్ వచ్చిన అధికారపార్టీలోని కొందరు నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిన మున్సిపల్ అధికారులు తాము నిర్మాణం చేపడుతున్న మెటికలను ధ్వంసం చేశారని పట్టణంలోని చంద్రబాబునగర్కు చెందిన కోళ్లమొరంకేశవరెడ్డి, కోళ్లమొరం చెన్నారెడ్డిలు ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాము నిర్మాణం చేపడుతున్న ఇంటి ప్రక్కనే రోడ్డంతా ఆక్రమించిన వాటిని పట్టించుకోకుండా అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నామని కక్షతో కూల్చివేతలకు దిగుతున్నారన్నారు. ధర్మవరంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల అతిక్రమించి నిర్మాణాలు చేపడితే మూడు సార్లు నోటీసులు ఇచ్చి వాటిని తొలగించాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. ఇచ్చిన నోటీసుకు సమాధానం ఇచ్చేలోపే అధికారులు కూల్చివేతలకు దిగారని వారు ఆవేదన వ్యక్తం చేశారు,

మాజీ ఎమ్మెల్యే సూరి అభిమానుల ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు, అభిమానులు ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పోటీ చేస్తున్నారని తప్పకుండా ఓటు వేయాలని వివరించారు. గోనుగుంట్ల గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, దేవేంద్ర రెడ్డి, బాల భాస్కర్, ల్యాబ్ నారాయణస్వామి, వేలూరు పెద్ద చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ జనసేన పార్టీలో చేరిక

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కొత్తపేటకు చెందిన మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డితో పాటు పలువురు నాయకులు గురువారం జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. 37వ వార్డు మాజీ కౌన్సిలర్‌తో పాటు వెంగళ్‌రెడ్డి, రమణారెడ్డి, చంద్రఓబుళ్‌రెడ్డి, రామచంద్రనాయుడు, నారాయణస్వామి, ఓబులేసు, సురేష్‌నాయుడు, శ్రీరాములు, కుమార్‌లకు చిలకం జనసేన కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చిలకం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం పని చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను నచ్చి పార్టీలో చేరామన్నారు.

చిలకం సమక్షంలో జనసేనపార్టీలో చేరిన వెంకటరెడ్డి, తదితరులు

'పురం' అభ్యర్థులుగా నేడు బాలయ్య, 24న దీపిక నామినేషన్ల దాఖలు

ప్రజాశక్తి-హిందూపురం

నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. నామినేషన్ల స్వీకరణకు నియోజకవర్గ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ముహూర్తాలను పెట్టుకున్నారు. నామినేషన్ రోజున భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు. గ్రామాల నుంచి భారీగా పార్టీ శ్రేణులను తరలించేందుకు సమాయత్త మవుతున్నారు. ఎంపీ అభ్యర్థులు శాంతమ్మ, బి కె పార్థసారథి, ఎమ్మెల్యే అభ్యర్థులు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం బాలకృష్ణ, 24వ తేదీన దీపిక నామినేషన్ దాఖలు చేయడానికి సిద్ధమయ్యారు.

నేడు బాలయ్య నామినేషన్ దాఖలు

సిటింగ్ ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ శుక్రవారం తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే స్థానిక టిడిపి నాయకులు నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేసుకుని జన సమీకరణ గురించి చర్చించారు.

24న నామినేషన్ వేయనున్న దీపిక

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక ఈ నెల 24వ తేదీ న తన నామినేషన్ ను వేస్తున్నట్లు సమాచారం. 24వ తేదీన పెద్ద ఎత్తున జన సమీకరణ చేపట్టాలని ఇప్పటికే వైసిపి నాయకులు వేణు రెడ్డి, ఇతర నాయకులు వార్డులు పంచాయతీల వారీగా నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. తాజాగా గురువారం వైసిపి జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ చిలమత్తూరు మండలంలో పర్యటించి నామినేషన్ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇలా రెండు పార్టీల నాయకులు జన సమీకరించేందుకు ముమ్మర ఏర్పాట్లలో ఉన్నారు.

ఎపిసిసి చీఫ్ షర్మిల నుంచి బి ఫారం అందుకుంటున్న శంకర్

రాప్తాడు కాంగ్రెస్ అభ్యర్థిగా సాకే శంకర్

ఆత్మకూరు : కాంగ్రెస్ అభ్యర్థి రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆది ఆంధ్ర సాకే శంకర్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు గురువారం ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డి శంకర్‌కు బి-ఫారం అందజేశారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, రాహుల్‌గాంధీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ గెలుపు అత్యవసరమని, ఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేపట్టి అత్యధిక మెజారిటీతోట గెలవాలని షర్మిల సూచించినట్లు ఆయన తెలిపారు.

టిడిపి కండువా వేసి ఆహ్వానిస్తున్న గుమ్మనూరు నారాయణ

టిడిపిలో పలు కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో గురువారం గుంతకల్లు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో వైసిపికి చెందిన పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఆర్‌ఎస్‌లో ఆటో కార్మికులు టిడిపిలో చేరారు. వారికి గుమ్మనూరు నారాయణ టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం 14వ వార్డులో జరిగిన టిడిపి పరిచయ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ మాట్లాడారు. వైసిపి నాయకులు టిడిపి కార్యకర్తలు, నాయకులకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని, టిడిపి వారు ఎవరూ భయపడొద్దు గుమ్మనూరు కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరామ్‌ను, ఎంపిగా అంబికా లక్ష్మీనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబును సిఎం చేసుకుంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.రవితేజ, ఎం.కె.చౌదరి, కరిడికొండ సూరి, న్యాయవాది సోమశేఖర్, ప్రతాప్, ప్రసాద్, మహ్మద్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

శివరామిరెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పామిడి

గుంతకల్లు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డికి మద్దతుగా గురువారం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఆయన స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి 4వ వార్డులో ఇంటింటికి వెళ్లి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. వెంకటరామిరెడ్డి మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నియోజకవర్గ యువ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, భోగాతి మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జోజోడే కుమార్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

25 మంది బైండోవర్

పుట్లూరు : మండలంలోని మడుగుపల్లి గ్రామానికి చెందిన 25 మందిని గురువారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. వారిని స్థానిక తహశీల్దార్ కార్యాలయం తీసుకెళ్లి తహశీల్దార్ మల్లికార్జునస్వామి ముందు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

ప్రజాశక్తి-సోమందేపల్లి

రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కేవలం టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. మేజర్ పంచాయతీ పరిధిలోని రాంబాబు కొట్టాలలో గురువారం సవితమ్మ స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి ముమ్మర ప్రచారం చేపట్టారు. గడప గడపకూ వెళ్లి టిడిపి ప్రకటించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్, మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రచారంలో భాగంగా సవితమ్మ ఓ ఇంటిలో మగ్గం నేసి చేనేత కార్మికులకు సంఘీభావం తెలిపారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రజలకు వివరించారు. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. చేనేతకు నిలయమైన సోమందేపల్లిలో చంద్రబాబు హయాంలో వేల మందికి చేనేత ముడి సరుకులకు డబ్బులు చెల్లించగా, జగన్ పాలనలో నేతన్న నేస్తం ద్వారా వందల మందికి కూడా లబ్ధి చేకూర్చలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, మండల కన్వీనర్ సిద్ధు, లింగప్ప, చంద్ర, వెంకటరమణ, ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

పేదల సంక్షేమమే వైసిపి ధ్యేయం : మెట్టు

ప్రజాశక్తి-డి.హీరేహాల్

పేదల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని రాయదుర్గం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం సాయంత్రం మండలం లోని హొసగుడ్డం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో నవరత్నాలు పేరిట కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. సంక్షేమ పథకం అందని ఇల్లు అనేది లేదని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగిందని భావిస్తేనే వైసిపికి ఓటు వేయాలని తమ అధినేత జగన్ అంటున్నారని, ఇలా చెప్పి ఓటు అడిగే దమ్మున్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు దేశ చరిత్రలోనే లేరని అన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ వన్నూరుస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు మల్లికా ర్జున, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నాగరాజు, ఎంపిటిసిలు శివలింగ, కళ్యాణ్, సురేష్, నాయకులు సింగాడి జగదీష్, రహంతుల్లా, తొండే వెంకటేష్, పులకుర్తి చంద్ర, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

డి.హీరేహాల్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మెట్టు

'సూపర్ సిక్స్'తో ప్రజలకు లబ్ధి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ తెలిపారు. ఆయన గురువారం రొళ్ల మండలంలోని వన్నారనపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా ఆయనకు మహిళలు హారతులిచ్చి గ్రామంలోకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్, మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపిగా పార్థసారధిని, ఎమ్మెల్యేగా తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే మనందరి ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, రాష్ట్ర వక్కలిగ సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభూషణ్, ఐ టిడిపి నాయకులు జగదీష్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, సాదరి నరసప్ప, మూర్తి, నారాయణప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి సునీల్ కుమార్

టిడిపి అజెండా లేని పార్టీ : వైసిపి

ప్రజాశక్తి - చిలమత్తూరు

తెలుగుదేశం పార్టీ అజెండా లేని పార్టీ అని వైసిపి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ అన్నారు. ఈ మేరకు గురువారం చిలమత్తూరు మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ టిడిపికి ఎలాంటి అజెండా లేదన్నారు. ప్రజలకు ఏమి చేస్తారో చెప్పడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆ పార్టీని మరో సారి గెలిపిస్తాయని అన్నారు. వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం రెట్టింపు ఉత్సాహంతో కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. ఈనెల 24 వ తేదీన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక నామినేషన్ వేస్తున్నారని ఈ కార్యక్రమానికి కార్యకర్తలు మద్దతు దారులు పెద్ద ఎత్తున నామినేషన్ కదులుతున్నారని అన్నారు. చిలమత్తూరు నుండి సుమారు 8 వేల మందిని కదిలిస్తామని అన్నారు. నామినేషన్ ప్రక్రియలోనే పార్టీ సత్తా చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజారెడ్డి, అభ్యర్థి దీపిక భర్త వేణురెడ్డి, ఎంపిపి పురుషోత్తమ రెడ్డి,సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, అన్సర్, అంజినరెడ్డి, గిరీష్ రెడ్డి, శంకర్ రెడ్డి, షాకీర్, బాబేనాయక్, దివాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రాఘవేంద్రరెడ్డి ,రామచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన బోర్డు మెంబర్

హిందూపురం : హిందూపురం రైల్వే స్టేషన్ ను రైల్వే బోర్డు మెంబర్ అనిల్ కుమార్ కండెవాల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. అధికారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం రైల్వే స్టేషన్ అమృత్ పథకం కింద ఎంపిక కావడంతో ప్రయాణికులకు అవసరమైన అన్ని అధునాతన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ పనులను పరిశీలించడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూస్తామన్నారు. దీంతోపాటు ఇంకా ఏమైనా సౌకర్యాలు అవసరమంటే వాటిని సైతం ఏర్పాటు చేయడానికి రైల్వే శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఇదే సందర్భంగా అప్పుడప్పుడు రైళ్లు హిందూపురం స్టేషన్ లో ఆగడం లేదని విలేకరులు ప్రస్తావించారు. దీనిపై స్థానిక స్టేషన్ మాస్టర్ రామచంద్రతో ఆరా తీశారు. నివేదిక తీసుకుని అవసరమున్న రైళ్లను ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని రైల్వే బోర్డ్ మెంబర్ చెప్పారు. ఇదే సందర్భంగా రైల్వే బోర్డ్ మెంబర్ అనిల్ కుమార్ కండెవాల్ టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజనప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ లు కలిసి ఆయనను సన్మానించి, వివిధ సమస్యలపై వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందే భారత్ రైలుతోపాటు పుట్టపర్తి నుంచి చెన్నై వెళుతున్న రైళ్లను హిందూపురంలో ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హిందూపురం నుంచి విజయవాడ వెళ్లడానికి ఒక్క రైలు మాత్రమే ఉందని, వారంలో మూడు రోజులు కొండవీడు ఎక్స్ ప్రెస్ తిరుగుతోందనిఈ రైలును ప్రతిరోజు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ డిఆర్‌ఎం యోగేష్ మోహన్, సీనియర్ డిసిఎం కృష్ణ చైతన్య, కృష్ణారెడ్డి, స్థానిక రైల్వే శాఖ అధికారులు సోమప్ప, కిరణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి

తొలిరోజు దాఖలైన నామినేషన్లు

అనంతపురంలో నామినేషన్ వేస్తున్న టిడిపి నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికలు 2024 నామినేషన్ల ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైంది. గురువారం అనంతపురం పార్లమెంట్ స్థానానికి రెండు సెట్లు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం స్థానానికి 4 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. కలెక్టరేట్‌లో ఎంపీ నియోజకవర్గ స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్‌కుమార్ స్వీకరించారు. మొదటగా అనంతపురం నగరానికి చెందిన శ్రీరంగనాథుల గోపీనాథ్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఎస్‌యుసిఐ కమ్యూనిస్టు పార్టీ తరుపున నగరంలోని ఆజాద్ నగర్‌కు చెందిన నాగముత్యాలు ఎంపీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ నియోజకవర్గం స్థానానికి ఎన్‌డిఎ కూటమి టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ తరుపున ఆయన సతీమణి శ్రీలక్ష్మి, జనసేన రాష్ట్ర నాయకురాలు పెండ్యాల శ్రీలత, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి తరుపున వైసిపి నాయకులు ఫయాజ్‌బాషా, ఎస్‌యుసిఐ పార్టీ తరుపున డి.రాఘవేంద్ర నామినేషన్ దాఖలు చేశారు. వైసిపి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తరుపున ఎస్.చంద్రకళ నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ వేస్తున్న శ్రావణిశ్రీ

శింగనమల : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ గురువారం మొదటి నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో బండారు కిన్నెరశ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, పొడరాళ్ల రవీంద్ర, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, జిసి.బాబు, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్న కేశవ్ కుటుంబ సభ్యులు

వజ్రకరూరు : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తరపున ఆయన సతీమణి పయ్యావుల హేమలత గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఉరవకొండ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్‌కు అందజేశారు.

నామినేషన్ వేస్తున్న పెద్దారెడ్డి తనయుడు

తాడిపత్రి రూరల్ : తాడిపత్రి నియోజకవర్గానికి కేతిరెడ్డి పెద్దారెడ్డి తరపున ఆయన తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. మొదటిరోజు ఒక నామినేషన్ మాత్రమే దాఖలైనట్లు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి తరపున నామినేషన్ వేస్తున్న నాయకులు

రాయదుర్గం : ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం ఒక నామినేషన్ దాఖలైంది. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన తొలిరోజు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంబి.చిన్నప్పయ్య తన సోదరుడు, న్యాయవాది, అనుచరుడితో కలిసి కార్యాలయానికి వెళ్లి రిటర్నింగ్ అధికారి ఎస్.కరుణకుమారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. కాగా నామినేషన్‌తో పాటు కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ జారీ చేసిన బీ-ఫారం కానీ, అఫిడవిట్ కానీ అందజేయలేదని ఆర్ఒ తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా వాటిని అందజేస్తానని అభ్యర్థి తెలిపారు. చిన్నప్పయ్య కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడం వరుసగా ఇది మూడోసారి.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి-పామిడి

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ఐదు రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో మండల పరిధిలోని జి.కొట్టాల మహిళలు గురువారం ఖాళీ బిందెలతో స్థానిక సచివాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీటి అవసరాలు తీర్చడానికి రెండు బోర్లు ఉన్నాయి. ఇందులో ఒకటి పూర్తిగా పాడైంది. మరో బోరుకు మోటారు సక్రమంగా లేకపోవడంతో నీటి ఎద్దడి నెలకొంది. ఐదు రోజులుగా నీరు సరఫరా కాకపోవడంతో ఎలా బతకాలని స్థానికులు ప్రశ్నించారు. ఇదే పంచాయతీలోని కాలాపురం గ్రామానికి పామిడి పెన్నానది నుంచి సత్యసాయి వాటర్ వస్తోందని, తమ గ్రామానికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. తాగునీటి సమస్యపై ఇప్పటికే అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. చేసేదిలేక ఖాళీ బిందెలతో సచివాలయం ముందు నిరసన తెలిపినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

'కూటమి' అభ్యర్థులను గెలిపించుకుందాం

టిడిపి నేతలు వైకుంఠం, నిమ్మల, జితేంద్రగౌడ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి-గుంతకల్లు

చిన్న చిన్న విభేదాలు ఉన్నా సర్దుకుని సమిష్టిగా పని చేసి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని టిడిపి 5వ జోన్ ఎన్నికల పరిశీలకులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, మాజీమంత్రి నిమ్మల కిష్టప్ప, నియోజకవర్గ ఇన్‌ఛార్జి జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలని కసాపురం రోడ్డులోని ఓ ఫ్యాంక్షన్ హాలులో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో భూకబ్జాలు, అక్రమ కేసులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు ఛార్జీలు, ఆస్తి పన్నులతో పేద, మధ్య తరగతి ప్రజలు చితికిపోయారన్నారు. ఈ సమయంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమం కావాలంటే చంద్రబాబు సిఎం కావాలన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలన్నారు. కేవలం 25 రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేసి వారిని తమ ఓటర్లుగా మలచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా గుమ్మనూరు జయరామ్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టిడిపి అభ్యర్థి గుమ్మానూరు జయరామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అందరినీ కలుపుకుని పని చేస్తానన్నారు. చంద్రబాబును సీఎంగా చేసుకోవడానికి కలిసికట్టుగా పని చేద్దామన్నారు. సిఎం జగన్ అరాచక పాలనతో ప్రజలు విసుగు చెందారని, మరో 25 రోజుల్లో సైకిల్ గుర్తుకు బటన్ నొక్కి ఇంటికి పంపుతారన్నారు. ఈ సమావేశంలో గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల, పట్టణ ప్రాంతాల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటేయాలి : విశ్వ

ప్రజాశక్తి-వజ్రకరూరు

వృద్ధుడికి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

వైసిపి అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ, చేసిన అభివృద్ధి చూసి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం విడపనకల్లు మండల పరిధిలోని చీకులగురికి, కొట్టాలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. యువత పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ ఒకవైపు సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ సుపరిపాలన అందిస్తుంటే, మరోవైపు ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కై, దోచుకోవడానికి చూస్తున్నాయని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం వచ్చాకే ప్రజల కష్టాలు తొలగాయని వివరించారు. ఒక్క చీకులగురికి గ్రామానికే నాలుగేళ్లలో రూ.25 కోట్ల లబ్ధి కలిగిందని వెల్లడించారు. సీఎం జగన్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. అనేక గ్రామాలకు రోడ్లు నిర్మించామన్నారు. మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండని అడిగిన ఏకైక నాయకులు దేశంలోనే జగన్ ఒక్కరే అన్నారు. ప్రజలు కూడా అన్నింటినీ చూడాలన్నారు. నాడు రైతు, డ్వాక్రా రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిన చంద్రబాబు కావాలో లేక మేనిఫెస్టోలో చెప్పిన హామీలను 99 శాతం అమలు చేసిన జగన్ కావాలో నిర్ణయించుకోవాలని కోరారు. తర్వాత ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను ఎంపీ అభ్యర్థిగా శంకరనారాయణను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, ఎంపిపి కరణం పుష్పావతి బీమ్‌రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, వైస్ ఎంపిపి సునీతారాణి, మండల కన్వీనర్ కన్వీనర్ బసన్న, జెసిఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, కొట్టాలపల్లి సర్పంచి లెజెండ్ రామాంజనేయులు, పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీరాములు, నాయకులు కరణం భీమిరెడ్డి, మోదుపల్లి బాబు, ఉమాశంకర్, అంపయ్య, ప్రసాద్, రఘురాములు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

'సంక్షేమం' కొనసాగాలంటే మళ్లీ జగన్ రావాలి

కేతిరెడ్డి పెద్దారెడ్డి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

ప్రస్తుతం పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని సీమలవాగుపల్లి, నరసాపురం, కుమ్మెత, అత్తిరాలదిన్నె, కొట్టాలపల్లె, పసులూరు, దేవుని ఉప్పులపాడు, రెడ్డిపల్లి, పెద్దయక్కలూరు, చిన్నయక్కలూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామిరెడ్డి, వేమనాథరెడ్డి, రవిప్రసాద్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, రామ్మూర్తిరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, రాము, శ్రీనివాసులురెడ్డి, రఘునాథరెడ్డి, గార్లదిన్నె అమర్నాథ్‌రెడ్డిచ, రాంబాబు, వెంకటేశ్వరరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పురుషోత్తం, నాగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోపిడీ పాలనకు చరమగీతం పాడాలి

ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు

ప్రజాశక్తి-నార్పల



ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

వైసిపి దోపిడీ పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని గడ్డంనాగేపల్లి, కర్ణపుడికి గ్రామాల్లో టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపితోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. బడగులకు మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. అనంతరం రిజర్వేషన్లను పెంచి పదవుల్ని ఇచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అంతేకాకుండా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు ఇచ్చి అభివృద్ధి చేసిన చరిత్ర టిడిపిది అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా నీరుగార్చిన ద్రోహి జగన్ అంటూ మండిపడ్డారు. ఇటువంటి తరుణంలో టిడిపి కుటుంబ సభ్యులందరూ ఏకతాటిపైకి వచ్చి ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాణకు ఓటు వేసి చంద్రబాబును సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు, ఆలం నాగర్జుననాయుడు, ఎర్రినాగప్ప, చంద్రబాబు, లక్ష్మీనాయుడు, నాగర్జున, వెంకటేష్, బాలయ్య, రమేష్, ప్రసాద్, వెంకటనాయుడు, పెద్ద వీరనారప్ప, లక్షమయ్య, నాయుడు, దొడ్లో నాయుడు, ఈశ్వరయ్య, ఆకుల అనిల్, ఆకుల రవితేజ, నాగరాజు, రామాంజి, గోపాల్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



విలక్షణం గుంతకల్లు రాజకీయం

జిల్లాలో ప్రముఖ రైల్వే డివిజన్ కేంద్రం అయిన గుంతకల్లు రాజకీయంగానూ నియోజకవర్గ కేంద్రంగా ఉంది. 2009లో గుంతకల్లు నియోజకవర్గంగా మారింది. అప్పటి వరకు గుత్తి నియోజవకర్గంలో ఉన్న ఆ ప్రాంతాన్ని నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గుంతకల్లుకు మార్చారు. రాజకీయంగా సాధారణ నేతలే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నా, ప్రాంతం రీత్యా మాత్రం గుర్తింపును తెచ్చుకుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గుంతకల్లు రాజకీయం ఎప్పడూ వైవిధ్య భరితంగానే ఉంటుంది. ప్రతి ఎన్నికల్లోనూ ఇక్కడ ఆయా పార్టీల నడుమ రాజకీయ వాతావరణం వేడిని పుట్టిస్తుంది. గుంతకల్లు అసెంబ్లీ నియోజక వర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మూడు మున్సిపాల్టీలు, నాలుగు మండలాలు ఉండడం విశేషం.

ప్రజాశక్తి గుంతకల్లు

- రైల్వే జంక్షన్‌తో ఆ ప్రాంతానికి గుర్తింపు
- రాజకీయంగా ప్రత్యేక స్థానం
- ప్రముఖుల ప్రాతినిధ్యం

గ్రామ పంచాయతీగా ఉన్న గుంతకల్లు అనతి కాలంలోనే అంచెలంచెలుగా నియోజవర్గ స్థాయికి ఎదిగింది. ఇందుకు ప్రధాన కారణం అక్కడున్న రైల్వే డివిజన్ అనే చెప్పాలి. రైల్వే డివిజన్ కేంద్రంగా గుంతకల్లు రూపాంతరం చెందినప్పటి నుంచి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతూ వచ్చింది. పట్టణంలో ప్రస్తుతం ఉన్న ఊరువాకిలి అప్పట్లో గుంతకల్లు ప్రధాన ఊరు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని పాతగుంతకల్లుగా పిలుస్తున్నారు. బ్రిటీష్ పాలకులు వారి అవసరాల రీత్యా ఇక్కడ రైల్వే కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 1871లో మద్రాసు-ముంబై రైల్వే లైన్‌ను ఏర్పాటు చేశారు. 1956లో గుంతకల్లు రైల్వే జంక్షన్‌గా డివిజన్ కేంద్రంగా రూపాంతరం చెందింది. రైల్వే డివిజన్ అభివృద్ధి చెందే కొద్దీ గుంతకల్లు నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందింది.

2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గుత్తి స్థానంలో గుంతకల్లును నియోజకవర్గ కేంద్రంగా మార్చారు. 1955లో గుత్తి నియోజక వర్గానికి ప్రథమంగా జరిగిన ఎన్నికల్లో (ఐఎన్‌సిపి) అభ్యర్థి రాజారాం తొలి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1962లో (సిపిఐ) అభ్యర్థి బికె.ఆదినారాయణ గెలుపొందారు. 1967లో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ తండ్రి ఆర్.రామచంద్ర గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. 1972లో వెంకట రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగాను,1978లో వెంకట రామయ్య కాంగ్రెస్-ఐ అభ్యర్థిగా విజయం సాధించారు. గుత్తి, గుంతకల్లు నియోజకవర్గాలకు ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్, కాంగ్రెస్-ఐ ఐదు సార్లు, టిడిపి ఐదు సార్లు, సిపిఐ ఒకసారి, ఇండిపెండెంట్ అభ్యర్థులు రెండు సార్లు, వైసిపి అభ్యర్థి ఒకసారి గెలుపొందారు.

టిడిపి ఆవిర్భావంతో మారిన గుంతకల్లు రాజకీయం

1978 వరకు గుత్తి కేంద్రంగానే రాజకీయాలు జరిగేవి. ఆ ప్రాంతానికి చెందిన నేతలే ఎమ్మెల్యేగా పోటీ చేసేవారు. 1983లో టిడిపి ఆవిర్భావంతో రాజకీయాలు గుత్తి నుంచి గుంతకల్లుకు చేరాయి. టిడిపి ఆవిర్భావం తర్వాత జరిగిన ఐదు ఎన్నికల్లో ఐదు సార్లు ఆపార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మూడు సార్లు కాంగ్రెస్ ఇక్కడి నుంచి గెలుపొందింది. వైసిపి ఒకసారి గెలుపొందింది. గుత్తి నియోజక వర్గం 2009లో గుంతకల్లు కేంద్రంగా మారింది. 2004లో గెలిచిన లీలావతి గుత్తి నియోజకవర్గానికి ఆఖరి ఎమ్మెల్యేగా పని చేశారు. 2009లో గుంతకల్లుకు జరిగిన తొలి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుంచి మధుసుదన్ గుప్తా గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో జితేంద్రగౌడ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వై. వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి తరపున వెంకటరామిరెడ్డి, టిడిపి తరపున గుమ్మనూరు జయరాం, కాంగ్రెస్ తరపున కె. ప్రభాకర్ పోటీ పడుతున్నారు.

గుంతకల్లు మున్సిపాల్టీ ప్రధాన ద్వారం

ఈ సారి త్రిముఖ పోరు

గుంతకల్లు నియోజవకర్గంలో ఈసారి జరిగే ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. టిడిపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోరు జరగనుంది. టిడిపి నుంచి స్థానికేతరుడు గుమ్మనూరు జయరాం, వైసిపి నుంచి వై. వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి కె. ప్రభాకర్ పోటీ చేయనున్నారు. గత ఎన్నికల్లోనూ జితేంద్ర గౌడ్, వెంట్రామిరెడ్డిల మధ్య పోటీ జరిగింది.

గాది లింగప్ప

రెండు సార్లు ఎన్నికైన గాది లింగప్ప

గుత్తి నియోజక వర్గం నుంచి గాది లింగప్ప ఒక్కరే రెండు సార్లు గెలుపొందారు. మిగితా సభ్యులు అందరూ ఒక్కసారికే పరిమితం అయ్యారు. పలువురు ఇతర నియోజకవర్గాల్లో గెలుపొందినా గుత్తి స్థానం నుంచి మాత్రం ఒక్కసారే ఎన్నికయ్యారు. టిడిపి తరపున గాది లింగప్ప 1985, 1994 ఎన్నికల్లో విజయం సాధించారు. రెండు సార్లు టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఈయన ఆ తరువాత మారిన రాజకీయ సమీకరణల దృష్ట్యా టిడిపిని వీడి కాంగ్రెస్‌లో చేరారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి సాయినాథ్‌గౌడ్‌పై ఓటమి చవిచూశారు. ఈయన కుమార్తె ఎన్.లీలావతి 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందారు. కాగ గుత్తి నుంచి గెలిచిన సందా నారాయణప్ప మరోసారి కళ్యాణదుర్గంలో, డికె.వెంకటరెడ్డి మరోసారి తాడిపత్రిలో గెలిచారు.

గుత్తి, గుంతకల్లు నియోజకవర్గంలో గెలిచిన అభ్యర్థులు, ప్రత్యర్థులు

సం॥	గెలిచిన అభ్యర్థి	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ
1955(ద్వి)	సందానారాయణప్ప	కాంగ్రెస్	టివి.రావు	సిపిఐ
	రాజారామ్	కాంగ్రెస్	ఎం.గోవిందులు	సిపిఐ
1962	వికె.ఆదినారాయణరెడ్డి	సిపిఐ	ఆర్.రామచంద్రగౌడ్	స్వతంత్ర
1967	ఆర్.రామచంద్రగౌడ్	ఇండి	టి.పాపసాహెబ్	కాంగ్రెస్
1972	డికె.వెంకటరెడ్డి	ఇండి	ఆర్.సుల్తానా	కాంగ్రెస్
1978	కె.వెంకట్రామయ్య	కాంగ్రెస్-ఐ	జాఫర్ సాహెబ్	జనతా
1983	పి.రాజగోపాల్	టిడిపి	కె.వెంకట్రామయ్య	కాంగ్రెస్
1985	ఎన్.గాదిలింగప్ప	టిడిపి	ఎ.జగదీష్	కాంగ్రెస్
1989	అరికెరి జగదీష్	కాంగ్రెస్	ఆర్.సాయినాథ్‌గౌడ్	టిడిపి
1994	గాది లింగప్ప	టిడిపి	ఆర్.సాయినాథ్‌గౌడ్	ఇండి
1999	ఆర్.సాయినాథ్‌గౌడ్	టిడిపి	గాది లింగప్ప	కాంగ్రెస్
2004	ఎన్.లీలావతి	కాంగ్రెస్	కెసి.నారాయణ	టిడిపి
గుంతకల్లు నియోజకవర్గంగా మారిన తరువాత				
2009	కె.మధుసూదన్‌గుప్తా	కాంగ్రెస్	ఆర్.సాయినాథ్‌గౌడ్	టిడిపి
2014	ఆర్.జితేంద్రగౌడ్	టిడిపి	వై.వెంకట్రామిరెడ్డి	వైసిపి
2019	వై. వెంకటరామిరెడ్డి	వైసిపి	ఆర్. జితేంద్రగౌడ్	టిడిపి

గుంతకల్లు రైల్వే జంక్షన్ కేంద్రం

నేడు కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

షర్మిల నుంచి బిఫాం అందుకుంటున్న మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల నుంచి భీఫాం అందుకున్నారు. గురువారం మడకశిర నియోజకవర్గం లో వైయస్ షర్మిల పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆమె చేతుల మీదుగా బీఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీఫార్మ్ అందించినందుకు వైఎస్ షర్మిలకు, తనకు టికెట్ వచ్చేనందుకు సహకరించిన సిడబ్ల్యుసి సభ్యుడు డాక్టర్ రఘువీరా రెడ్డికి జిల్లా పార్టీ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రెండు సెట్ల నామినేషన్ వేయనున్నట్లు ఆయన చెప్పారు. ఆ తరువాత వామపక్షాల సహకారంతో త్వరలో మరో రెండు సీట్లు వేస్తామన్నారు. ఈ నామినేషన్‌కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

ధర్మవరంలో ఒక నామినేషన్

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గురువారం నామినేసన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ ఎం. వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నామినేషన్లు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరించబడునని తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజులలో ఉండదన్నారు. నామినేషన్ వేసేవారు 4 సెట్లు వేయవచ్చునని తెలిపారు. అభ్యర్థితో పాటు మొత్తం ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.

నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

వైసీపీ అధికారంలోకి వస్తే మాఫియా రాజ్యం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి అట్టహాసంగా మూడు నామినేషన్లు దాఖలు

నామినేషన్ దాఖలులో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మాఫియా రాజ్యం ఏలుతుందని టిడిపి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆమె గురువారం పుట్టపర్తిలో నామినేషన్ వేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పల్లె సింధూర రెడ్డితో పాటు యువ నేత పల్లె క్రిష్ణ కిషోర్ రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వేర్వేరుగా నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారథి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి వేలాది మంది ప్రజలు, టీడీపీ, జన సేన, బీజేపీ కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈసందర్భంగా ముగ్గరు మూడు సెట్ల నామినేషన్లు పత్రాలను వేర్వేరుగా మధ్యాహ్నం 12.15 గంటలకు సమర్పించారు. వీరితో పాటు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, జన సేన పార్టీ ఇన్ ఛార్జ్ పత్తి చంద్రశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ ,టీడీపీ హిందూపురం జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప టీడీపీ జిల్లా నాయకులు రేస్కో మాజీ చైర్మెన్ లాయర్ రాజశేఖర్, వాల్మీకి సాధికారత కమిటీ అధ్యక్షుడు రామాంజనేయులు ,సాలెక్క గారి శ్రీనివాసులు, వడ్డేర్ల సాధికారత కమిటీ అధ్యక్షుడు పల్లపు రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సైకో పాలనకు అంతం పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వలిపి సోమ శేఖర్ , కాలే నాయక్, ఎద్దుల ప్రమోద్ రెడ్డి, రామ్ లక్ష్మణ్, సామకోటి ఆదినారాయణ, శ్రీరామ్ నాయక్, శ్రీరామిరెడ్డి, కంసల నారాయణస్వామి, జగన్, లాయర్ హరికృష్ణ, జన సేన నాయకులు అబ్దుల్, బెంగళూరు టిడిపి ఫోరం, బాలాజీ రాయల్ తదతరులు పాల్గొన్నారు.

పార్లమెంటు స్థానానికి వైసీపీ నుంచి ఒక నామినేషన్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

హిందూపురం పార్లమెంటు స్థానానికి వైసీపీ నుంచి ఒక సెట్ నామినేషన్ వేశారు. ఆ పార్టీ అభ్యర్థి శాంతమ్మ తరపున ఆమె ఏజెంట్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా రిటర్నింగ్ అధికారి అరుణ్ బాబుకు ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు.త్వరలోనే మరో సెట్టు నామినేషన్‌ను పార్టీ అభ్యర్థి శాంతమ్మ దాఖలు చేస్తారని లక్ష్మినారాయణరెడ్డి తెలిపారు.

కూటమి కుట్రలను తిప్పికొట్టండి : వైసిపి

ప్రజాశక్తి - కదిరి టౌన్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కూటమి నాయకులు, అభ్యర్థుల కుట్రలను తిప్పికొట్టాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం కదిరి పట్టణంలోని నాలుగో వార్డులో కౌన్సిలర్ కృపాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మక్బూల్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేనితనంతో ప్రతిపక్షాలు అవాకులు, చవాకులు పేలుతున్నాయని విమర్శించారు. ప్రజలను మోసం చేయడానికి కుట్ర పన్నుతున్నారని వాటిని తిప్పి కొట్టాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, వైసిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తల వెంకటరమణ, యువ నాయకుడు ప్రణీత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాషా, వైస్ చైర్‌పర్సన్ కొమ్ము గంగాదేవి శంకర్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసుఉంటేనే వైసిపికి ఓటు వేయాలని ఆపార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఒడిసి మండలం లోని ఇనగలూరు పంచాయతీలో రామిరెడ్డి పల్లి ,శెట్టి వారి పల్లి, బోడేద్దులవారి పల్లి, తదుపరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలకు మంచి చేసింది శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కష్టారెడ్డి, నాయకులు తుమ్మల షామీర్ భాష, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి. సర్పంచ్ చిట్వేలు బాబా ఫక్రుద్దీన్, గోవిందు, జగన్ మోహన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

కొత్తచెరువు రూరల్ : మండల పరిధిలోని వంగంపల్లి, ఇరుగంపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో వైసిపి నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి బావమరిది రాఘవరెడ్డి కొత్తచెరువు మండల అబ్జర్వర్ అవుటాల రమణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు ఆవుటల రమణారెడ్డి పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, జడ్పిటిసి గంగాదేవి, సర్పంచులు శ్రీనివాసులు, సంజీవ రాయుడు, నాగభూషణం, సాంబశివరెడ్డి, కృష్ణారెడ్డి,మటన్ శంకర. దాల్ మిల్లు సూరి తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో 'కందికుంట' మార్క్

20 ఏళ్లుగా ప్రజలతో ప్రయాణం

ప్రజాశక్తి-కదిరి టౌన్

అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల గురించి ఆలోచించే నాయకుడు, ప్రజలకు కష్టం వస్తే చాలు వారి కష్ట, నష్టాలను అండగా నిలబడే నాయకుడు కందికుంట వెంకటప్రసాద్ అన్న పేరు కదిరి నియోజకవర్గ ప్రజల నుంచి విన్పిస్తోంది. కదిరి ప్రాంత సమస్యలపై అవగాహన కలిగి ప్రజలతోనే జీవితం ప్రయాణం సాగిస్తున్న కందికుంటతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని టిడిపి నాయకులు, కార్యకర్తలు విశ్వసిస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రచారాల్లో ప్రజల వద్దకు వెళ్లి వివరిస్తున్నారు. నియోజకవర్గంలోకి కందికుంట వెంకటప్రసాద్ రాక మునుపు టీడీపీలో స్థిరమైన నాయకత్వం లేక ఆ పార్టీతో పాటు ఆ పార్టీ శ్రేణులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి ఉండేది. కందికుంట 2004లో రాజకీయాల్లోకి వచ్చిన తరువాత టీడీపీకి కదిరిలో బలం చేకూరింది. తన మార్కు రాజకీయాలతో టిడిపి ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా వ్యక్తిగత ఓటు బ్యాంకు కూడా సంపాదించుకున్నారని ఆయన అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2019 ఎన్నికల అనంతరం కదిరి నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల నుంచి అధికార ఒత్తిళ్లకు తట్టుకుని కార్యకర్తలకు కందికుంట అండగా నిలిచారని ఆపార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన నేతగా పేరొందిన కందికుంట వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ శ్రేణులతో కలిసి తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎవరెన్ని బెదిరింపులకు గురిచేసినా పోరాటాల్లో ముందుంటున్నారు. కదిరి నియోజకవర్గం అభివృద్ధి వైపు దూసుకు వెళ్ళాలంటే అది కందికుంట వల్లనే సాధ్యమవుతుందని ఆయన అభిమానులు తెలియజేస్తున్నారు. అధికార పార్టీ నేతలు భూకబ్జాలు ఇతర రాజకీయ దందాలు మరీ ముఖ్యంగా కీలక పదవుల్లో ఒకే సామాజిక వర్గానికి పెద్దపీట వేసి తీవ్ర అసమ్మతిని వ్యతిరేకతను మూట కట్టుకున్నారని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు.

కదిరి నియోజకవర్గంలో అత్యధిక శాతం బీసీలు, ఇతర సామాజిక వర్గమైన మైనార్టీ, బలిజ ఓటర్లు ఇక్కడ ప్రధాన భూమికను పోషిస్తున్నారు. ప్రస్తుత అధికార పార్టీ నేతలు ఆయా వర్గాలను రాజకీయంగా, ఆర్థికంగా అణచివేత ధోరణికి గురిచేశారని టిడిపి నాయకులు విమర్శిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఈ నియోజకవర్గంలో టిడిపికి చెందిన మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అధికార పార్టీ అక్రమాలకు, ఆగడాలకు కళ్లెం వేస్తూ నిరంతరం ప్రజలతో మమేకమై నియోజక వర్గంలో బలమైన శక్తిగా ఎదిగి ప్రజలలో మాస్ లీడర్‌గా ముద్ర వేసుకున్నారని టిడిపి నాయకులేకాకుండా రాజకీయ మేధావులు అభిప్రాయపడుతున్నారు. గత 20 సంవత్సరాలుగా కందికుంట మీద ఉన్న అభిమానం, విశ్వాసం ప్రజల్లో ఏమాత్రం చెక్కు చెదరలేదని కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజలకు అండగా నిలబడతున్న ఆయన నాయకత్వం పట్ల నమ్మకంతో వచ్చే ఎన్నికల్లో కదిరి నుండి ఎమ్మెల్యేగా కందికుంట గెలుస్తారని టిడిపి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

కొనసాగుతున్న వలసల పరంపర

కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వంపై నమ్మకంతో ఈసారి టిడిపిలోకి భారీగా వలసల పరంపర కొనసాగుతోంది. ప్రతి రోజూ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు కందికుంట సమక్షంలో టిడిపిలోకి చేరుతున్నారు. 20 ఏళ్లుగా గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల కోసం పనిచేసిన కందికుంట గెలుపు కోసం టిడిపి శ్రేణులు ఎన్నికల కురక్షేత్రంలో పనిచేస్తూ ముందుకు సాగుతున్నారు.